క్లుప్తంగా

సామాజిక తనిఖీ గ్రామ సభ



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ చేపట్టిన విచారణలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సేకరించిన వివరాలను ప్రజల ముందు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏపీవో సౌజన్య, పంచాయతీ కార్యదర్శి రాజేశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాలలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ చేశామన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షౌకత్‌అలీ, శ్యాంరావు, బాలకిషన్‌రావు, రాజీవ్‌కుమార్, రాంచంద్రం, రంజిత్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి బాలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నూతన కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



రాజంపేట : రాజంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలో 2025– 26 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్ అప్ గ్రేడ్ చేశారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నూతనంగా ఈ సంవత్సరం ఇంటర్‌లో ఫార్మ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు, ఆర్టీఫిషియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం గ్రామంలోని పలు చోట్ల ఇంటర్మీడియట్ కోర్సులు, అడ్మిషన్లపై ప్రచార కార్యక్రమం చేపట్టామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 12వ తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఆరో తరగతి అడ్మిషన్లు కూడా పూర్తయినట్లు తెలిపారు.

ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన ర్యాలీ



ఎల్లారెడ్డి : పట్టణంలో మున్సిపల్ సిబ్బంది సోమవారం ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై వంద రోజుల కార్యాచరణ నిర్వహించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

క్రెడా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ (క్రెడా) సంఘ భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. వేద పండితులు జి.అంజనేయశర్మ భూమి పూజ చేశారు. క్రెడా అధ్యక్షుడు జి.లక్ష్మీనర్సాగౌడ్, ప్రతినిధులు బి.రాంచందర్ నాయక్, ఎం.రాజలింగం, దేవదాస్, రాధకిషన్‌రెడ్డి, రాజ్‌కుమార్, బి.శంకర్‌గౌడ్, రఘోత్తంరెడ్డి, కల్లెం సత్యం, ధర్మపురి, జి.సంజీవ్‌రెడ్డి, గంజి సతీష్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నారెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని అన్ని గ్రామాలల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని స్థానిక ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. బిచ్కుంద– కల్లాలి, జుక్కల్– సోమూర్ సబ్‌స్టేషన్లకు వచ్చే 33 కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు తమకు సహకరించాలని వారు కోరారు.


క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి


డీపీవోలో... ఎస్పీ రాజేశ్ చంద్ర


జిల్లా గ్రంథాలయ సంస్థలో.. చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి


క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


బిచ్కుంద కోర్టులో... జడ్జి వినిల్ కుమార్


మహమ్మద్‌నగర్‌లో.. తహసీల్దార్ సవాయిసింగ్


ఎల్లారెడ్డి ఏఎంసీలో.. చైర్‌పర్సన్ రజిత


నస్రుల్లాబాద్‌లో .. నాయబ్ తహసీల్దార్ బావయ్య


మద్నూర్‌లో.. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సౌజన్య


సదాశివనగర్‌లో.. ఎంపీడీవో సంతోష్

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుక


ఎల్లారెడ్డిలో.. ఇన్‌చార్జి ఆర్డీవో కిరణ్మయి

జిల్లా వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రాష్ట్ర సాధనలో అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


రాజంపేటలో.. తహసీల్దార్ జానకి


క్యాంప్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


లింగంపేటలో.. ఎంఈవో షౌకత్‌అలీ


నాగిరెడ్డిపేటలో.. ఎంపీడీవో ప్రభాకరచారి


గాంధారిలో.. తహసీల్దార్ రేణుక చౌహాన్


తాడ్వాయిలో..ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ


మాచారెడ్డిలో... తహసీల్దార్ శ్వేత


దోమకొండలో..ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్


బీబీపేటలో.. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్


భిక్కనూరులో.. తహసీల్దార్ సునీత


పిట్లంలో.. మార్కెట్ కమిటీచైర్మన్ చీకోటి మనోజ్


పెద్దకొడప్‌గల్‌లో.. ఎస్సై మహేందర్


జిల్లా బీజేపీ కార్యాలయం ముందు..


జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు..


జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..


బోర్లంలో.. బీఆర్ఎస్ నాయకులు


నిజాంసాగర్‌లో.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు


బాధ్యతలు స్వీకరిస్తున్న నస్రుల్లాబాద్ తహసీల్దార్ సువర్ణ


సదాశివనగర్ తహసీల్దార్ సత్యనారాయణ


భిక్కనూరు తహసీల్దార్ సునీత


బీబీపేట తహసీల్దార్ గంగాసాగర్

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : నస్రుల్లాబాద్ తహసీల్దార్‌గా సువర్ణ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక, మొరం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. గతంలో పనిచేసిన ప్రవీణ్ కుమార్ డోంగ్లీ మండలానికి బదిలీపై వెళ్లారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి తహసీల్దార్‌గా శ్వేత సోమవారం బాధ్యతలను తీసుకున్నారు. తాడ్వాయి తహసీల్దార్‌గా పనిచేసిన రహీమొద్దీన్ కొమరం భీం జిల్లాకు తిరిగి బదిలీపై వెళ్లారు. మాచారెడ్డి తహసీల్దార్‌గా పనిచేసిన శ్వేతత బదిలీపై తాడ్వాయికి వచ్చారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి): సదాశివనగర్ తహసీల్దార్‌గా సత్యనారాయణ బాధ్యతలను స్వీకరించారు. సదాశివనగర్ తహసీల్దార్‌గా విధులను నిర్వర్తించిన గంగాసాగర్ బీబీపేటకు బదిలీకాగా ఆయన స్థానంలో సత్యనారాయణ బాధ్యతలను స్వీకరించారు.

భిక్కనూరు: మండల తహసీల్దార్‌గా సునీత బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ శివప్రసాద్‌ను ఉన్నతాధికారులు కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం డీఏవోగా బదిలిచేశారు. అక్కడ డీఏవోగా పనిచేస్తున్న సునీతను భిక్కనూరు తహసీల్దార్‌గా నియమించారు.

బీబీపేట: మండల నూతన తహసీల్దార్‌గా గంగాసాగర్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన సత్యనారాయణ సదాశివనగర్‌కు బదిలీ కావడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న గంగాసాగర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

బదిలీ అయిన తహసీల్దార్‌కు సన్మానం

మాచారెడ్డి: బదిలీపై వెళ్లిన మాచారెడ్డి తహసీల్దార్ శ్వేతను తహసీల్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ రమేష్, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఎన్నిక



శెట్పల్లిసంగారెడ్డిలో ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు, బంజరలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శెట్పల్లిసంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వెంకన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, మాలపాటి అధ్యక్షుడు కొమ్ముల సాయిలు, మాలోత్ తండా అధ్యక్షుడు రమావత్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయికుమార్, మోహిద్, గోపాల్, నగేష్, సాయిరాం పాల్గొన్నారు.

ఓటింగ్ ద్వారా గ్రామకమిటీ..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని బంజర కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్ష పదవికి సోమవారం ఓటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు వేసిన ఓట్ల ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్ష పదవికి గ్రామానికి చెందిన ముగ్గురు పోటీ పడ్డారు. దీంతో ఎన్నిక సమావేశానికి వచ్చిన 48మంది కార్యకర్తలచే ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన మూడేర్ నరేశ్ 24ఓట్ల మెజార్టీతో ప్రథమస్థానంలో నిలిచారు. ఈ మేరకు గ్రామ కో–ఆర్డినేటర్ నర్సింహారెడ్డి గ్రామకమిటీ అధ్యక్షుడిగా నరేశ్‌ను, ఉపాధ్యక్షుడిగా పోతుల భూమయ్యను నియమించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు బలపర్చిన అభ్యర్థిని భారీమెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ నగేశ్వర్, కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఇమామ్, నాయకులు లింబియా తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరవలేనివి

బిచ్కుంద(జుక్కల్) : స్వరాష్ట్రం కోసం దశబ్దాలుగా పోరాడిన అమరవీరుల త్యాగాలు మరవలేనివని అందరి గుండెల్లో గూడుకట్టుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జునప్ప షెట్కార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అమర వీరుల బలిదానాలను గుర్తు చేసుకుంటు నాయకులు కంటితడిపెట్టుకున్నారు. వారి బలిదానాలను సోనియా గాంధీ గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్ల అవుతున్నా ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖయ్యుం, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లికార్జునప్ప షెట్కార్

పటేల్ రమేశ్‌కు సన్మానం

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్,

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, నాయకులు ఐరేని సందీప్ కుమార్, గుడుగుల శ్రీనివాస్, శ్రీకాంత్, సత్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

హెచ్ఈసీ గ్రూపు ప్రారంభం

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొత్తగా హెచ్ఈసీ గ్రూపును ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ గడ్డం గంగారాం తెలిపారు. ఇప్పటి వరకు కాలేజీలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో బోధన జరుగుతుందన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి హెచ్ఈసీ గ్రూపును ప్రారంభించామని, అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపల్ కోరారు.

అసత్య ఆరోపణలు

ఎల్లారెడ్డి: తన ఎదుగుదలను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎల్లారెడ్డి 7వ వార్డు కాంగ్రెస్ నాయకుడు కుక్కల ప్రశాంత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాను పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడినట్లు ఆరోపిస్తూ ఏడో వార్డు అధ్యక్ష పదవి నుంచి తొలగించడాన్ని తప్పుపట్టారు. తనను తొలగిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పేంత వరకు వార్డు అధ్యక్షుడిగా కొనసాగుతానని పేర్కొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మద్నూర్ (జుక్కల్): క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని ఎస్సై విజయ్ కొండ పేర్కొన్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర్ హడత్ వ్యాపారుల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన మేనూర్ టీంకు మొదటి బహుమతిగా రూ. 11, 111, ద్వితీయ బహుమతిగా గెలుపొందిన శేఖాపూర్ టీంకు రూ.5, 555 నగదు పురస్కారం అందించారు. ప్రతి ఓటమి గెలుపుకు నాంది అని ఎస్సై అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామపెద్దలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

జేఈఈలో ప్రతిభ చాటిన విద్యార్థి

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థి సయ్యద్ మునీబు ఖాదిరి సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్‌ఇండియా 2664 ర్యాంకు సాధించాడు. విద్యార్థి తల్లిదండ్రులు ఇస్మాయిల్, సంజీదా తబస్సుమ్‌లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. మునీబు ఖాదిరి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్ గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 15లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్, బత్తుల రాములు, రాజు, రవి పాల్గొన్నారు.